సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం । 17 । సెప్టెంబర్ । 2022



లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం
- రంపచోడవరం సబ్ కలెక్టర్ సింహాచలం

8లో



పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి 8లో
- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం
- స్పందనలో 65 వినతుల స్వీకరణ

వైఎస్సార్‌సీపీలో చేరికలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం 9లో
- వైఎస్సార్ సీపీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ సమక్షంలో చేరిక



న్యూస్‌రీల్

పోలీసుశాఖలో భారీగా బదిలీలు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి సర్కిల్‌లో శుక్రవారం భారీగా బదిలీలు జరిగాయి. సర్కిల్‌లోని రాజవొమ్మంగి, జడ్డంగి స్టేషన్ల నుంచి 17 మంది పోలీసులు జిల్లాపరిధిలోని పాడేరు, మోతుగూడెం, మారేడుమిల్లి, వై. రామవరం, డుంబ్రిగుడ తదితర స్టేషన్లకు బదిలీ అయ్యారు. వీరిలో ఏఎస్‌ఐలు, హెచ్‌సీలు, పోలీస్‌కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ రెండు స్టేషన్లల్లో కొత్తగా 18 మంది సిబ్బంది విధుల్లో చేరారు. మూడు సంవత్సరాల సర్వీసు పూర్తయిన వారికి ఈ బదిలీలు అనివార్యం అని సీఐ రవికుమార్ అన్నారు. ఇదిలా వుండగా జిల్లావ్యాప్తంగా వివిధ స్టేసన్ల నుంచి 171 మందిని బదిలీ చేస్తు ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన వివరించారు.

21, 22 తేదీల్లో జిల్లా స్థాయి క్రీడా జట్ల ఎంపిక

సాక్షి, పాడేరు : రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2022–23కు సంబంధించి జిల్లా స్థాయి క్రీడా జట్లను ఈ నెల 21, 22వ తేదీల్లో ఎంపిక చేస్తామని జిల్లా క్రీడా ముఖ్య శిక్షకుడు ఎ.జగన్మోహనరావు తెలిపారు. స్థానిక తలారి సింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో ఈ ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. 21న అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్, లాన్ టెన్నిస్, 22న టేబుల్ టెన్నిస్, హాకీ, వాలీబాల్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, పవర్ లిఫ్టింగ్ క్రీడాంశాలపై ఎంపిక ఉంటాయన్నారు. స్విమ్మింగ్‌కు సంబంధించి 22న అనకాపల్లిలోని దివాన్షి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఎంపిక ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు ఈ నెల 19వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకుని 21,22న నిర్వహించే ఎంపికకు హాజరు కావాలని కోరారు. జిల్లా స్థాయిలో ఎంపికైన సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు రాష్ట్రస్థాయి ఎంపికకు హాజరు కావాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వివరాలకు 7780204017, 9000274225లో సంప్రదించాలని ఆయన కోరారు.

మరో చిన్నారి మృతి

హుకుంపేట మండలంలో వారం రోజుల్లో ఐదు శిశు మరణాలు



పనసపుట్టులో 108 వాహనంలో తల్లి ఒడిలోనే మృతి చెందిన చిన్నారి

హుకుంపేట: మండలంలో వారం రోజుల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతి చెందారు. మూడు రోజులక్రితం గడుగుపల్లి, బొడ్డాపుట్టు గ్రామాల్లో ముగ్గురు చిన్నారులు, ఈనెల 14వ తేదీన గడికించుమండలో ఐదు నెలల బాలుడు మృతి చెందాడు. తాజాగా శుక్రవారం పాతకోట పంచాయతీ పనసపుట్టు గ్రామానికి చెందిన బెటికారి కాంతమ్మ, గాసన్న దంపతుల రెండు నెలల చిన్నారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది రావడంతో గురువారం పాడేరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించి గ్రామానికి తీసుకువచ్చారు. అయినా సరే ఊపిరి సరిగ్గా ఆడక శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడి తీవ్ర అస్వస్థతకు గురైంది. శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఆస్పత్రికి 108 వాహనంలో ఆస్పత్రికి తరలించేందుకు బయలుదేరుతుండగా తల్లి ఒడిలోనే చిన్నారి ప్రాణాలు విడిచింది. మండలంలో వరుసగా శిశు మరణాలు సంభవించడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

సరిహద్దుల్లో కట్టుదిట్టం



ఆవుకు వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యాధికారి భాస్కరరావు,సిబ్బంది



ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని జోలాపుట్టులో చెక్ పోస్టు సిబ్బందితో మాట్లాడుతున్న పశు వైద్య సిబ్బంది

పశువులకు సంక్రమించే లంపీ వ్యాధి పట్ల పశుసంవర్థకశాఖ ముందుస్తుగానే అప్రమత్తమైంది. విజయనగరం,శ్రీకాకుళం జిల్లాల్లో ఈ వ్యాధి ప్రభావం ఉన్నందున జిల్లాలో పశువులకు సోకకుండా ఆంధ్రా ఒడిశా సరిహద్దు గ్రామాల్లో పశువుల సంతలను రద్దు చేసింది. చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి వ్యాక్సినేషన్ ముమ్మరం చేసింది.

- లంపీ స్కిన్ వ్యాధిపై పశుసంవర్థకశాఖ అప్రమత్తం
- పశువుల సంతలు రద్దు
- జిల్లాలోకి ప్రవేశించకుండా సరిహద్దు గ్రామాల్లో చెక్‌పోస్టులు
- ముందస్తు వ్యాక్సినేషన్‌కు 55 వేల డోసులు సిద్ధం

ముంచంగిపుట్టు: పశువులకు సంక్రమించే లంపీ స్కిన్ వ్యాధి ప్రభావం పొరుగుల జిల్లాలో ఉండటంతో జిల్లా పశువైద్య ఆరోగ్యశాఖ ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. దీనిలో భాగంగా ఇతర జిల్లాల పశువులు జిల్లాలోకి రాకుండా ఉండేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. వాతావరణంలో మార్పుల కారణంగా క్యాప్రీపోక్స్ అనే వైరస్ వల్ల ఈ వ్యాధి సోకుతుందని పశువైద్యులు చెబుతున్నారు. దీనిని ముద్ద చర్మవ్యాధి అని కూడా పిలుస్తారు. రాష్ట్రంలో విజయనగరం, శ్రీకాకుళం, పల్నాడు జిల్లాల్లో ఇప్పటికే వ్యాధి వ్యాప్తి మొదలైంది. దీని ప్రభావం జిల్లాలో లేకుండా సరిహద్దు గ్రామాల్లో పశువుల (వారపు) సంతలను రద్దు చేశారు. వ్యాధి ప్రభావం లేకుండా ఉండేందుకు వ్యాక్సినేషన్ ముమ్మరం చేసినట్టు పశువైద్యశాఖ అధికారులు తెలిపారు.

ప్రత్యేక ఐసోలేషన్ తప్పనిసరి..

లంపీ వ్యాధి సోకిన పశువులకు చర్మం మీద బొడిపెలు,కణుతులు ఏర్పడతాయి.పాల దిగుబడి తగ్గుతుంది.జ్వరం వస్తుంది. వ్యాధి తీవ్రత పశువుల చర్మంపై స్పష్టంగా కనిపిస్తుంది. చర్మంపై ఏర్పడిన బొడిపెలు చితికిపోయి వాటి నుంచి రక్తం కారుతుంది. దోమలు, ఈగలు ద్వారా ఒక పశువు నుంచి మరోక పశువుకు ఎంతో వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఈ లక్షణాలు బయట పడేందుకు కనీసం నాలుగు నుంచి 14 రోజులు పడుతుంది. పశువులకు గోట్‌ఫాక్స్ వ్యాక్సిన్ వేయడం ద్వారా లంపీ వ్యాధిని నివారించవచ్చని పశువైద్యులు చెబుతున్నారు. వ్యాధి సోకిన పశువులు కోలుకోవడానికి కనీసం 12 రోజులు పడుతుంది. వ్యాధి సోకిన పశువులకు మూడు కిలోమీటర్ల దూరంలో ప్రత్యేక ఐసోలేషన్‌లో ఉంచి వైద్య సేవలు ఎంతో అప్రమత్తంగా అందించాలి. లక్షణాలు బట్టి వైద్యుల సూచన మేరకు చికిత్స అందించాలి.

ఉత్తర భారత దేశం నుంచి..

లంపీ స్కిన్ వ్యాధి ఉత్తర భారతదేశం నుంచి వచ్చినట్టు పశుసంవర్థకశాఖ గుర్తించింది. రాజస్తాన్, పంజాబ్‌ల్లో ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. అక్కడ నుంచి ఆవులను కొనుగోలు చేసి తీసుకురావడంతో మన రాష్ట్రంలోకి వ్యాధి ప్రవేశించినట్టు అధికారులు చెబుతున్నారు.

ప్రత్యేక బృందం ఏర్పాటు

జిల్లాలో లంపీ వ్యాధి రాకుండా జిల్లా పశుసంవర్థకశాఖ అధికారులు చర్యలు ఇప్పటికే మొదలు పెట్టారు. జిల్లా పశుసంవర్థకశాఖాధికారి వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. సరిహద్దుల్లో జరిగే పశువుల వారపు సంతలను బృందం సభ్యులు తాత్కాలికంగా రద్దు చేశారు. వ్యాధి తీవ్రతపై గిరి రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

సరిహద్దుల్లో 12 చెక్‌పోస్టులు

జిల్లాలోని 22 మండలాల్లో జోలాపుట్టు, సంగడ, సీలేరు, నీలిపాక, చిలకపనస, పాములరాయి, సీతగుంట, జైపూరు జంక్షన్, గన్నేల, చిలకలగెడ్డ, డొకరాయి, పూల్కపేట గ్రామాలు రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన పశువులు రాకుండా ఉండేందుకు 12 చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి పశువులను జిల్లాలోకి రాకుండా ఉండేలా పగడ్బంధీగా చర్యలు చేపట్టారు.

ముమ్మరంగా వ్యాక్సినేషన్

లంపీ వ్యాధిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుస్తు చర్యల్లో భాగంగా వ్యాక్సినేషన్ చేపట్టింది. జిల్లాలో 2.60 లక్షల పాడి పశువులు ఉన్నాయి. 55 వేల డోసుల గోట్‌ఫాక్స్ టీకాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. జిల్లాలో సరిహద్దు గ్రామాల్లోని పశువులకు ముందస్తుగా వ్యాక్సిన్ వేస్తున్నారు.

ఇప్పటివరకు 7,156 డోసుల వ్యాక్సినేషన్ వేసినట్టు పశువైద్యశాఖ అధికారులు తెలిపారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఆవులు,గేదెల్లో లంపీ స్కిన్ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచిస్తున్నారు.

ఆందోళన వద్దు



లంపీ వ్యాధి గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయితే అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలోని పశువులకు లంపీ వ్యాధి సోకకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పశువులను మన జిల్లాకు రాకుండా మండలాల్లో పశువైద్య సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశాం. ముందస్తు వ్యాక్సినేషన్ ముమ్మరం చేశాం.

– డాక్టర్ జి.వెంకటస్వామి, జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి

ఆదివాసీ బాలల్లో ఆంగ్ల వికాసం

ఏ సౌకర్యాలు లేని మారుమూల ఆదివాసీ గ్రామంలో చిన్నారులు తెలుగు మాట్లాడదానికే ఇబ్బందులు పడుతుంటారు. వారి ఆదివాసీ భాష కువిలో మాట్లాడదం చిన్నతనం నుంచి అలవాటు. ఆ భాషలోనే ఉపాధ్యాయులు బోధిస్తుంటారు. తెలుగు, ఇంగ్లిష్ బోధించే విషయంలో ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పవు. ఈ పరిస్థితుల్లో నలుగురు ఆదివాసీ చిన్నారులు ఇంగ్లిష్‌లో అనర్గళంగా మాట్లాడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

- ఇంగ్లిష్‌లో అనర్గళంగా మాట్లాడుతున్న ఆదివాసీ చిన్నారులు
- ఆశ్చర్యపరుస్తున్న భాషా పరిజ్ఞానం
- వంచెడిగొంది పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటగిరి కృషి



పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు గిరి

సాక్షి, పాడేరు : జిల్లాలోని పాడేరు మండలం గొండెలి పంచాయతీ మారుమూల గిరి శిఖర గ్రామమైన వంచెడిగొంది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివాసీ చిన్నారుల ఇంగ్లిష్ పరిజ్ఞానం అందరినీ ఆకట్టుకుంటోంది. ఉపాధ్యాయుడు చల్లంగి వెంకట గిరి ఇక్కడ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఈ పాఠశాలలో 32 మంది ఆదివాసీ చిన్నారులు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్నారు. వీరిలో ఐదో తరగతికి చెందిన నవ్య, రాణి, చాందిని, కృష్ణ వంశీలు ఇంగ్లిష్‌లో సత్తా చూపుతున్నారు. వీరు ఇంగ్లిష్ టు ఇంగ్లిష్ మాట్లాడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. వీరికి ఉపాధ్యాయుడు చల్లంగి వెంకట గిరి గుణాత్మక విద్య అందించేందుకు ఎంతో శ్రమిస్తున్నారు. తెలుగు కూడా సక్రమంగా రాని ఈ చిన్నారులకు తెలుగుతో పాటు వారి మాతృభాష కువిని కూడా నేర్పారు. ఇంగ్లిష్ అక్షర జ్ఞానాన్ని కూడా ఆయన ఎంతో శ్రమించి అందించారు. చిన్నారులంతా పాఠశాలకు సక్రమంగా రావడంతో పాటు చదువుపై శ్రద్ధ వహించడంతో ఉపాధ్యాయుడు గిరి పడుతున్న కష్టానికి ఫలితం దక్కింది.

ప్రభుత్వానికి నివేదిక

ఈ మారుమూల ఆదివాసీ గ్రామంలోని నలుగురు చిన్నారులు ఇంగ్లిష్‌లో అనర్గళంగా మాట్లాడి ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించడంపై జిల్లా విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపింది. నవ్య, రాణి, చాందిని, కృష్ణ వంశీలు ఇంగ్లిష్‌లో మాట్లాడిన అంశాలను వీడియో రూపంలో తీసి రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు పంపారు. ఈ నెల 11వ తేదీన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇతర అధికారులతో పాటు సీఎంవో కార్యాలయం నుంచి మరో అధికారి, డీఈవో పి.రమేష్ ఉపాధ్యాయుడు గిరికి స్వయంగా ఫోన్ చేశారు. ఇక్కడ ఆదివాసీ చిన్నారుల ఇంగ్లిష్ పరిజ్ఞానాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సమగ్రంగా వివరించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 12వ తేదీన డీఈవో రమేష్, ఎంఈవో సరస్వతి కాలినడకన వంచెడి గొంది పాఠశాలకు వెళ్లారు. ఉపాధ్యాయుడు గిరిని అభినందించారు. ఆదివాసీ చిన్నారుల ఇంగ్లిష్ పరిజ్ఞానాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.



ఇంగ్లిష్‌లో పరిజ్ఞానం సాధించిన వంచెడిగొంది పాఠశాలకు చెందిన ఆదివాసీ చిన్నారులు

చిన్నారులందరికీ ఆంగ్ల పరిజ్ఞానమే లక్ష్యం



పాఠశాలలోని చిన్నారులందరికీ ఇంగ్లిష్ పరిజ్ఞానం అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నా. ఏడాదిన్నర నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నాను. రోడ్డు అభివృద్ధి చెందకపోయినప్పటికీ ప్రతికూల పరిస్థితుల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్తున్నా. ఆదివాసీ చిన్నారుల మాతృభాష కువితో పాటు ఇంగ్లిష్‌లో కూడా బోధన చేపట్టా. ప్రస్తుతం నలుగురు చిన్నారులు ఇంగ్లిష్‌లో బాగా పట్టు సాధించారు. మిగిలిన చిన్నారులను కూడా వారి స్థాయికి తీర్చిదిద్దుతా.

– చల్లంగి వెంకట గిరి, ఉపాధ్యాయుడు, వంచెడిగొంది పాఠశాల

నకిలీ పోలీసుల హల్‌చల్

- గ్రామాల్లో చొరబడి ఒడిశా పోలీసులు అంటూ తనిఖీలు
- ప్రశ్నించడంతో పరారీ
- ఫిర్యాదు చేసిన సరిహద్దు గ్రామాల గిరిజనులు



భయాందోళనలో దాబుగూడ గిరిజనులు



మాచ్‌ఖండ్ ఎస్‌ఐకు ఫిర్యాదు చేస్తున్న సరిహద్దు గిరిజనులు,బాధితులు

ముంచంగిపుట్టు: ఆంధ్ర–ఒడిశా సరిహద్దు గ్రామాల్లో నకిలీ పోలీసులు హల్‌చల్ చేశారు.దీంతో సరిహద్దు గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని వనుగుమ్మ పంచాయతీ దాబుగూడ గ్రామంలోని వంతాల నగేష్ ఇంటికి గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఎనిమిది మంది వచ్చారు. ఇళ్లను సోదా చేయాలంటూ ఇంటిలోకి ప్రవేశించారు. ఎందుకు సోదా చేస్తున్నారని నగేష్ ప్రశ్నించడంతో వారు అతనిని భయపెట్టే ప్రయత్నం చేశారు. నగేష్ గట్టిగా కేకలు వేయడంతో దాబుగూడ గ్రామస్తులంతా నిద్రలేచి ఇంటికి వచ్చారు. దీనిని ముందే పసిగట్టిన వారు అక్కడి నుంచి పరారయ్యారు.అంతటితో ఆగక తర్లగూడ గ్రామానికి వెళ్లి కొర్ర అర్జున్ ఇంటికి వెళ్లి ఇదేవిధంగా ఒడిశా పోలీసులు అంటూ హల్ చల్ చేశారు.అక్కడ కూడా గ్రామస్తులు ఎదురు తిరగడంతో ఒడిశా వైపు పారిపోయారు. వనుగుమ్మ పంచాయితీలో పలు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా ఇలా ఒడిశా పోలీసులు అంటూ గుర్తు తెలియని వ్యక్తులు తిరుగుతుడడం పట్ల సరిహద్దు గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. దీంతో శుక్రవారం సర్పంచ్ మిల్కి, ఎంపీటీసీ భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ నేతలు దేవా, నీలకంఠం, పితబాష్, బాధిత కుటుంబాలు మాచ్‌ఖండ్ పోలీసు స్టేషన్‌కు తెలియజేశారు. ఎస్‌ఐ సంతోష్ పాడేకు వినతిపత్రం అందించారు. గ్రామాల్లోకి వచ్చిన వారు ఒడిశా పోలీసులు కాదని ఆయన స్పష్టం చేశారు. ఎవరనేదానిపై దర్యాప్తు చేస్తామని ఆయన పేర్కొన్నారు. నకిలీ పోలీసుల విషయాన్ని స్థానిక పోలీసులకు సరిహద్దు గ్రామాల గిరిజనులు తెలియజేశారు.

పాడేరులో పూల గుబాళింపు

- మార్కెట్లో భారీగా దాలియా, బంతి అమ్మకాలు
- గిట్టుబాటు ధరలో గిరి రైతుల్లో ఆనందం



పాడేరు సంతలో దాలియా పూల అమ్మకాలు



వివిధ రంగుల్లో దాలియాలు



మార్కెట్‌కు తీసుకువచ్చిన పెద్ద బంతి

సాక్షి,పాడేరు : పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం వేకువజామునుంచి పూల అమ్మకాలు భారీగా జరిగాయి. గిరిజన ప్రాంతాల్లో గిరిజన రైతులు సాగు చేస్తున్న రంగు రంగుల దాలియాలు, పెద్ద, చిన్న బంతి పూలకు మైదాన ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంది. దాలియా పూల వ్యాపారం రెండు నెలల నుంచి భారీగా జరుగుతోంది. ఈ ఏడాది కూడా వాతావరణ పరిస్థితులు దాలియా సాగుకు అనుకూలించడంతో విరగ్గాశాయి. దాలియా పూలు బుట్ట రూ.50 నుంచి రూ.70కు విక్రయిస్తున్నారు. శ్రావణమాసంలో బుట్ట రూ.200లకు కూడా విక్రయించి మంచి లాభాలు పొందారు. పాడేరు మండలంలోని డి.గొందూరు, డోకులూరు, బరిసింగి, గుత్తులపుట్టు, హుకుంపేట మండలంలోని మఠం, శోభకోట, తడిగిరి, అడ్డుమండ, గడికించుమండ, సూకూరు, కొట్నాపల్లి పంచాయతీలు, పెదబయలు మండలంలోని పెదకోడాపల్లి, కుంతుర్ల, గంపరాయి, గలగండ పంచాయతీల్లో దాలియా సాగవుతోంది. సీతమ్మ కాటుక రకంతో పాటు పెద్ద బంతిని కూడా పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల, పెదబయలు, డుంబ్రిగుడ మండలాల్లో సాగు చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్నందున ఈ ఏడాది ముందుగానే పూల దిగుబడి ప్రారంభమైంది. సీతమ్మకాటుక రకం బంతి బుట్ట రూ.400, పెద్దబంతి రూ.200 నుంచి రూ.300కు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ధర బాగుండటంతో గిరి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సద్వినియోగం

- కలెక్టర్ సుమిత్ కుమార్
- జాబ్ మేళాకు 1620 మంది హాజరు
- 314 మంది ఎంపిక



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్



నియామక పత్రం అందజేస్తున్న పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న మెగా జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో స్వయంసమృద్ధి సాధించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మెగా జాబ్‌మేళాను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో ఫార్మసీ, మదర్ అండ్ ఫాదర్ నర్సింగ్ సర్వీసెస్, ఎస్‌బీఐ కార్డ్స్, వరుణ్ మోటార్స్, పేటీఎం సర్వీసెస్, దక్కన్ కెమికల్స్, అరబిందో ఫార్మాస్యూటికల్స్, హెటిరో డ్రగ్స్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్టు, ఎంఎస్ఎన్ ల్యాబరేటరీస్, మోహన్ స్పిన్‌టెక్స్ తదితర 11 సంస్థల్లో 770 ఉద్యోగాల భర్తీకి మెగా జాబ్‌మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగం చేస్తూనే తమ నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకుని ఆయా రంగాల్లోని అదనపు కోర్సులు చేయాలని సూచించారు. కంపెనీల ప్రతినిధులు కూడా యువత నైపుణ్యాల మెరుగుకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాకు ఇంత పెద్ద సంఖ్యలో యువతీ, యువకులు హాజరు కావడం శుభ పరిణామమన్నారు. పోస్టులకు ఎంపిక కాని యువతీ, యువకులంతా నిరుత్సాహ పడకుండా మరో ప్రయత్నం చేయాలని, రానున్న రోజుల్లో నిరంతరం జాబ్‌మేళాలు, స్వయం ఉపాధి అవకాశాలు పెంపును ప్రభుత్వ యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు. జాబ్‌మేళాకు 1620 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 314 మంది ఎంపికయ్యారు. సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.రోహిణి, సీడాప్ జేడీఎం కల్యాణి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సంగీత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిట్టబ్బాయి, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోలు గౌరీశంకరరావు, పి.రమేష్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కొట్టగుళ్లి కొండాజీ పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేత

ప్రైవేటు రంగ సంస్థల్లో ఆకర్షణీయమైన వేతనాలు అందిస్తున్నారని, ఆయా సంస్థల్లో ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ గిరిజన యువతీ, యువకులను కోరారు. జాబ్‌మేళాలు మోహన్ స్పింటెక్స్‌లో 33 మంది, హెటిరో డ్రగ్స్ కంపెనీలో 06, అరబిందోలో 17, మదర్ అండ్ ఫాదర్ హోమ్ కేరింగ్‌లో 68, అపోలో ఫార్మసీలో 102, నవతా ట్రాన్స్‌ఫోర్ట్‌లో 48, వరుణ్ మోటార్స్‌లో 10 మంది, డెక్కన్ కెమికల్స్‌లో 30 మంది ఉద్యోగాలు పొందారు. వీరికి ఐటీడీఏ కార్యాలయంలో ఆయన నియామక పత్రాలు అందజేశారు.

సీఎస్సార్ నిధులతో జిల్లా ఆస్పత్రుల్లో వసతులు

అరకు ఎంపీ మాధవి



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ మాధవి

కొయ్యూరు: పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కేటాయించిన రూ.10 కోట్ల సీఎస్ఆర్ నిధులను అల్లూరి, పార్వతీపురం మన్యంలోని జిల్లా ఆస్పత్రుల్లో సౌకర్యాలకు వెచ్చిస్తామని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి వెల్లడించారు. శుక్రవారం ఆమె శరభన్నపాలెంలోని స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. సీఎస్సార్ నిధులతో జిల్లా ఆస్పత్రుల్లో ఇంక్యుబేటర్లు, జనరేటర్లు, ఇతర పరికరాలు కొనుగోలు చేస్తామన్నారు. కాఫీ సాగును ఉపాధి హామీతో అనుసంధానం చేయాలని అనేకసార్లు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్‌ముండను కోరినట్టు చెప్పారు. మరోసారి ఇదే విషయాన్ని లోక్‌సభలో ప్రస్తావిస్తామన్నారు. మన్యంలో సాగు చేస్తున్న పసుపు పంటకు పక్కనే ఉన్న ఇతర పంటలకు రసాయనాలు వినియోగించడం వల్ల అవి కలుషితం చేస్తున్నాయన్నారు. ఈ కారణంగా ఇక్కడ పండించే పసుపు సాగుకు గ్రేడింగ్ తగ్గి గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. దీనిపై వ్యవసాయశాఖ, శాస్త్రవేత్తలను సలహాలు, సూచనలు అడిగామన్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు వేలకు పైగా సెల్ టవర్లు కేటాయించిందన్నారు. ఆర్టికల్ 375 ప్రకారం కేంద్రం నుంచి నిధులు విడుదల చేయాలని కోరామని, అవి వస్తే కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మినీ స్టేడియాల ఏర్పాటు, విలువిద్య, కొయ్యూరులో కుస్తీ అకాడమి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు ఆమె తెలిపారు. దత్తత తీసుకున్న గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఆమె చెప్పారు.

విద్యుత్ ఉత్పాదన మెరుగుకు కృషి : సీఈ

ముంచంగిపుట్టు: ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన మెరుగుకు ప్రాజెక్టు సిబ్బంది కృషి చేయాలని సీలేరు కాంప్లెక్స్ సీఈ వెంకటేశ్వరరావు సూచించారు. విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి దిగజారి పోవడాన్ని తెలుసుకున్న ఆయన శుక్రవారం ప్రాజెక్టును సందర్శించారు. ఉత్పాదన తగ్గడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యుత్ కేంద్రంలో ఆరు జనరేటర్ల సహాయంతో 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. కానీ ప్రస్తుతం 2,5 నంబర్ల జనరేటర్ల సహాయంతో కేవలం 40 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి జరుగుతోంది. ఇటీవల మరమ్మతులు చేపట్టిన ఆరో నంబరు జనరేటర్ గురువారం వినియోగంలోకి వచ్చి శుక్రవారం మరమ్మతుకు గురి కావడంపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టులో జరుగుతున్న జనరేటర్ల మరమ్మతుల వ్యవహారంపై అధికారులతో ఆయనే స్వయంగా సమీక్షిస్తున్నట్టు తెలిసింది.ఇప్పటికే 1,6 నంబర్ల గల జనరేటర్లు కొంతకాలంగా పని చేయడం లేదు. తాజాగా 3,4వ జనరేటర్లు మరమ్మతుకు గురై నిరుపయోగంగా మారాయి. ప్రాజెక్టు అధికారులు మూడవ నంబరుల జనరేటర్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి

- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం
- ఐటీడీఏ స్పందనలో 65 వినతుల స్వీకరణ

సాక్షి, పాడేరు : వివిధ శాఖల పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ అభిషేక్‌లతో కలిసి స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమశాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రెవెన్యూ, తదితర శాఖల్లో 151 ఫిర్యాదులు పరిష్కరించాల్సి ఉందన్నారు. వీటిని త్వరితగతిన పరిష్కరించి సమాచారం అర్జీదారులకు పంపించాలని ఆదేశించారు. డీఆర్వో బి.దయానిధి, డీఎఫ్‌వో వినోద్‌కుమార్, గిరిజన సంక్షేమ డీడీ ఐ.కొండలరావు, ఈఈలు డీవీఆర్ఎం రాజు, ఎ.వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఈఈ కె.లావణ్యకుమార్, ఆర్అండ్‌బీ ఈఈ బాలసుందర బాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌బీఎస్ నందు, ఉద్యానవన శాఖ డీడీ ఎ.రమేష్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

వినతులివీ..

- పాడేరు మండలం గబ్బంగి పంచాయతీకి చెందిన రేగం కొండబాబు దేవరాపల్లి నుంచి కొత్తాబు వరకు తారురోడ్డు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు.
- పెదబయలు మండలం రూడకోట పంచాయతీ పెద్దకొండ గ్రామస్తులు పి.మన్మథరావు, పి.బాల రాజు,తదితరులు పెద్దాపుట్టు నుంచి పెద్దకొండ వరకు తారురోడ్డు నిర్మించాలని కోరారు.
- అరకులోయ మండలం బొండాం గ్రామస్తుడు పూజారి లవకుశ గ్రామంలో నిర్మించిన అంగన్‌వాడీ భవనానికి బిల్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.
- పెదబయలు మండలానికి చెందిన పి.సాయి రాని, మూలగరువుకు చెందిన ఎం.నయోమి ఉద్యోగ నిమిత్తం వినతిపత్రం ఇచ్చారు.
- హుకుంపేట మండలం పట్టాం పంచాయతీ గంగుడి గ్రామానికి చెందిన ఎంపీటీసీ డుంబేరి బాలరాజు వార్డుసభ్యుడు డుంబేరి బాలన్నలు సీసీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు.
- అనంతగిరి మండలం కోనాపురం ఎంపీపీ పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని సర్పంచ్ గుబాయి అప్పలమ్మ వినతి పత్రం అందజేశారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

రంపచోడవరం సబ్ కలెక్టర్ సింహాచలం

రంపచోడవరం: గర్భ శిశులింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని రంపచోడవరం సబ్ కలెక్టర్ కట్టా సింహాచలం అన్నారు. రంపచోడవరంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారణ నేరమనే విషయంపై మహిళ శిశు సంక్షేమశాఖ, ఆరోగ్య శాఖలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏడీహెచ్‌వో ప్రతి స్కానింగ్ సెంటర్‌ను సందర్శించి వాటి పనితీరును పరీక్షించి అందరికీ సేవలను అందించవలసిదింగా ఆదేశించారు. గత సమావేశంలో సమీక్షించిన అంశాలపై పరిష్కార మార్గాలను అడిగి తెలుసుకున్నారు. బాల్య వివాహాలను ఆరికట్టడం, బిడ్డకు బిడ్డకు రెండేళ్ల వ్యవధి ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి మెడికల్ షాపులను పరిశీలించి గర్భ విచ్ఛిత్తికి సంబంధించిన మాత్రలు ఉంటే ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

హెల్త్ అసిస్టెంట్ల ఔదార్యం


కిడ్నీ వ్యాధిగ్రస్తుడు అర్జున్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న ఏడీఎంహెచ్‌వో లీలాప్రసాద్, గిరిజన వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు

పాడేరు రూరల్: ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ వైద్యం కోసం ఇబ్బంది పడుతున్న ఉద్యోగికి సహచరులు తమ వంతు సాయాన్ని అందించారు. ఆర్థిక భరోసా అందించి, ధైర్యం చెప్పి ఔదార్యాన్ని చాటుకున్నారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మజ్జి అర్జున్ అనే ఉద్యోగి గత రెండేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రి డయాలసిస్ సెంటర్‌లో వైద్య చికిత్సలు పొందుతున్నారు. వారానికి రెండుసార్లు డయాలసిస్ చేసుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్టు సహచర హెల్త్ అసిస్టెంట్లు తెలుసుకున్నారు. ఇందులో భాగంగా వారు సేకరించిన రూ.34,500 నగదును పాడేరు ఏడీఎంహెచ్‌వో డాక్టర్ కె.లీలాప్రసాద్, గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శెట్టి నాగరాజు చేతుల మీదుగా బాధితుడు మజ్జి అర్జున్‌కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏడీఎంహెచ్‌వో డాక్టర్ లీలాప్రసాద్ మాట్లాడుతూ సిబ్బంది చేసిన సాయాన్ని కొనియాడారు. కాంట్రాక్ట్ హెల్త్ ఉద్యోగులకు ఏమైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గిరిజన ప్రాంత వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శెట్టి నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులను అభినందించారు. సహచర ఉద్యోగులు అందించిన సహాయం, ధైర్యానికి బాధితుడు కిల్లో అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు.

మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు గ్రీటింగ్ కార్డు



ముంచంగిపుట్టు: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు పోస్టల్‌శాఖ వినూత్న ప్రయత్నం చేసింది. ఆయన ఫొటో పోస్టల్‌శాఖ ప్రత్యేకంగా గ్రీటింగ్ కార్డును రూపొందించింది. గ్రామాల్లో ఉన్న బ్రాంచ్ పోస్టాఫీసుల్లో ఈ గ్రీటింగ్ కార్డును అందుబాటులో ఉంచింది. ఒక్కో దానిని రూ.50కు పోస్టుమాస్టర్ల ఆధ్వర్యంలో విక్రయిస్తోంది. దీనిలో భాగంగా అరకు ఐపీవో బి.ఉపేంద్ర ఆదేశాల ముంచంగిపుట్టు,పెదబయలు మండలాల్లోని పోస్టుమాస్టర్లు ఈ గ్రీటింగ్ కార్డు విశిష్టతను గ్రామాల్లో వివరించి విక్రయిస్తున్నారు.


గ్రీటింగ్ కార్డులు అందిస్తున్న పోస్టల్ ఉద్యోగి

ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తప్పనిసరి

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: ఏజెన్సీలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఇక నుంచి రోజూ ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు తప్పనిసరిగా వేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశించారు. ఐటీడీఏ సమావేశపు హాలులో శుక్రవారం గిరిజన సంక్షేమశాఖ డీడీ శ్రీనివాసరావుతో కలిసి సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫేస్ రికగ్నిషన్ యాప్ హాజరుకు ఆధార్‌కార్డు లింక్ అవుతుందని, ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రతిరోజూ హాజరు వేయాలని హెచ్ఎంలను ఆదేశించారు. నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ ద్వారా హాజరు వేసి నెట్‌వర్క్ ప్రాంతంలో అప్‌లోడ్ చేయాలని పీవో ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన బోధనతో పాటు వారి ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే దగ్గరలోని పీహెచ్‌సీకి తరలించాలని ఆదేశించారు. వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ఆశ్రమ పాఠశాలలకు నెలలో ఎన్ని సార్లు వచ్చారనే విషయంపై పీవో ఆరా తీశారు. సిక్‌లో ఉన్న విద్యార్థుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి నెల ఐదో తేదీలోగా డైట్ బిల్లులు సమర్పించాలన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలకు పది సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. అమ్మ ఒడి పథకం , నాడు-నేడు పనులపై పీవో ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు హెచ్ఎంలు స్కూల్ భవనాలు, ఆర్‌వో ప్లాంట్‌ల మరమ్మతులు, తదితర సమస్యలను పీవో దృష్టికి తీసుకువచ్చారు.వీటిపై ఆయన స్పందించి, తగిన చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో ఏఎంఎం నియమానికి ప్రతిపాదనలు పంపినట్టు చెప్పారు. సమావేశంలో ఈఈ డేవిడ్‌రాజు, ఏటీడబ్ల్యూవోలు రామతులసి, హాసిని, డీఎస్‌వో బి.ఎస్. కుమార్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే


లా కాలేజీ విద్యార్థులతో పీవో సూరజ్ గనోరే

చట్టాలపై సంపూర్ణ అవగాహన అవసరం

రంపచోడవరం: ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం పీఎస్ఆర్ లా కళాశాల విద్యార్థులతో ఐటీడీఏఈ పీవో సూరజ్ గనోరే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసిందన్నారు. వాటిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏజెన్సీలో 1/70 చట్టం, గిరిజన విద్య గురించి పీవో వివరించారు. ఏజెన్సీలో శివారు ప్రాంతాల్లో రోడ్ల ఏర్పాటుకు ఫారెస్టు క్లియరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. విద్యార్థులు చట్టాలపై సంపూర్ణ అవగాహన చేసుకుని ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. లా కాలేజీ ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకుడు మూర్తి తదితరులున్నారు.

క్లాసిఫైడ్స్ సాక్షి

Education

DISTANCE EDUCATION

- A.U డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డిగ్రీ మరియు పీజీ అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ డైరెక్ట్ 10th మరియు Inter One sitting అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్ : 73862 63237, 90590 86040 [V- 1440]
- Open 10th ఒన్ సిట్టింగ్ Inter, Degree (All), PG (All), BBA, BCA, B.Li.Sc, MBA, MCA, M.Li.Sc, Diploma, B.Tech, M.Tech, Pharmacy, B.Ed, M.Ed, UGC. అప్రూవ్ యూనివర్సిటీల నుండి మరియు AU Degree, PG ఒన్ సిట్టింగ్ (Lateral entry), 100% Result. Ph : 83417 74299 [V-770436]

Real Estate

FLAT FOR SALE

- Narashimha Nagar, 2BHK 1250 Sft, East / West Facing Under Construction, Near Rythu Bazar. Reasonable Price. Cont : 98488 23239 [V- 933]
- New 3 BHK & 2 BHK Flats 3 BHK-300 Mtrs. - R.K.Hospital 2 BHK - 1km - CMR Central Chinna Gantyada, Gajuwaka. Ph : 89779 99861, 95507 92290 [V- 1464]
- 1500 Sft Flat, North Facing, 1st Flr, Car Parking, Lift etc. 10yrs Old. Nr. Sketing Park, 60 Ft Rd, Muralinagar, No Brokers Plz. Ph : 98851 28080 [V- 1435]
- Flats For Sale : East & West Facing, MVP Colony, Vishakapatnam A.P. Call: 9059182455 [H-783227]
- 2 B/R 1050 Sft North Facing 38 Lac Near By Kommadhi Jn.. (Sivaskhati Nagar) Raedy to Occupy. Cont : 98484 92948 [V- 770432]
- 1162 Sft, 2 BHK, Flat at Bhoyapalem Jn.. 200 ft From NH-16 (NH-5) First Floor West Facing. Cont : 82803 26122 [V-791824]
- పెందుర్తి - సాయిరాం లే అవుట్‌లో వుడా 217 చ॥గ॥ N/F లో సెల్లార్ + 3 ఫ్లోర్స్ - ఫ్లోర్ వైజ్ 3 BHK - 1950 Sft ఫ్లాట్స్ అమ్మకం. & జంగాలపాలెంలో S/F కార్నర్ 200 గ॥ స్థలం అమ్మకం. ఫోన్ : 99638 53888, 98487 32785 [V-1165]
- Flat For Sale- 3 BHK high end Duplex Penthouse flat fully furnished, sea facing in 3 Levels, Total Area-3000 Sqft. near Vuda Park Beach Road. Ph No- 9542352229 / 9437189609. [WB-28568]

HOUSE FOR SALE

- 200 Sqy (30x60) MIG, VUDA Layout Building For Sale. East Facing at Vinayakanagar, Pedagantyada, Gajuwaka. No Brokers. Ph : 83400 78719, 91824 05110 [V- 791775]
- పెందుర్తి దగ్గర జుత్తాడ మరియు అక్కిరెడ్డిపాలెంలో ఇండివిడ్యువల్ ఇల్లులు అమ్మకమునకు కలవు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర : 89784 54855, 88856 57995 [V- 5225]
- Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 98480 39898, 63029 64854 [V- 780413]

LAND FOR SALE

- దేశపాత్రునిపాలెం నుండి కలపాక వెళ్ళే రోడ్‌లో తారురోడ్డు అనుకొని 2 ఎకరాల భూమి అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే సంప్రదించండి. ఫోన్ : 98499 73333 [V-11263]

PLOT FOR SALE

- తగరపువలస Y - జంక్షన్ డైరెక్ట్ నేషనల్ హైవే ఫేసింగ్ లోన్ సదుపాయం కలదు. VMRDA అప్రూవ్డ్. సంప్ర : 94406 01463, 80997 77156 [V-5240]
- గుర్ల హైవేకి 300 మీటర్ల దూరంలో 100 గజాలు, రూ.5,00,000/-. కేవలం రూ.3,20,000/- చెల్లించి మిగతాది నెలకి రూ. 15,000/- చొప్పున కట్టుకోవచ్చు. ఫోన్ : 91108 20789 [V-1467]
- VMRDA Approved LP లతో దొరతోట, భీమిలి, ఆనందపురం, నవరవల్లి, భోగాపురం మరియు అచ్యుతాపురంలలో ప్లాట్లు కలవు. బ్యాంకు లోను. ఫోన్ : 95531 77755 [V-1463]
- Prime Land in Dwarakanagar 390 Sq.yds (30x90) North Facing with Old Building. Cont : 79014 98199 [V- 9662]
- అగనంపూడి సాయి హిల్స్ వుడా లే అవుట్‌లో 500 గజాలు ఫ్లాట్స్ అమ్మకం. 60 ఫీట్ రోడ్డు Opp : గేటెడ్ కమ్యూనిటీ విల్లా, APIIC ఇండస్ట్రియల్ జోన్, టాటా కేన్సర్ హస్పిటల్ దగ్గర. ఫోన్ : 94944 90968 [V- 9672]
- కొత్తవలస - విజయనగరం హైవేకి దగ్గర్లో అతిపెద్ద ఉడా అప్రూవ్ లే అవుట్ " కోహినూర్ హిల్స్ "లో 90, 167, 180, 200, 267, 311 గ॥ ఆల్ ఫేసింగ్ ప్లాట్లు అతి తక్కువ ధరలో కలవు. ఫోన్ : 96523 30845 [V- 2390]
- కొత్తవలస - దేవరాపల్లి రోడ్‌కు దగ్గర్లో DTCP అప్రూవల్‌తో అన్ని సదుపాయాలతో చ॥గ॥ 3800/-లకే ప్లాట్స్ కలవు. ఫోన్ : 95738 02010, 99596 53726 [V- 2271]
- కొత్తవలసకు దగ్గర్లో రాబోయే రాయపుర్ హైవేకు దగ్గర్లో ల్యాండ్ కన్వర్షన్ 30FT రోడ్స్‌తో చ॥గ॥ 5200/- లకే ప్లాట్స్‌కలవు. ఫోన్ : 81215 32500 [V- 2270]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

SHOP FOR SALE

- గాజువాక కణితి రోడ్డులో మోహిని పాన్‌షాపు సెంటర్ దగ్గరలో రోడ్డుకు అనుకొని షాపు అమ్మకంనకు కలదు. ధర : 60 లక్షలు. సంప్ర : 98499 73333 [V-11264]

Services

BUSINESS OFFER

- వెస్ట్రన్ గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్‌తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2691]

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 920]
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర ✆ 96590 57777 [B-453]

MARRIAGE SERVICE

- మీ అమ్మాయి / అబ్బాయికి పెళ్ళి సంబంధం కావాలా ? ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. మీ బయోడేటాలో నిజాయితీ ఉంటే, మేము కచ్చితంగా పెళ్ళి చేస్తాము. 75% విచారణతో (T & C Apply). ఫోన్ : 89776 36484 [V-9671]

OLD AGE HOME

- విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 98487 99968 [V-11215]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1424]
- శ్రీ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-1458]

T.V. REPAIR

- 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5235]
- SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791235]

Wanted

- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 83099 74722 [G-782022]
- విశాఖ సాగర్ నగర్‌లో 25 మంది సెక్యూరిటీ గార్డులు కావలెను. హైట్ 5'6", 12 గం॥ డ్యూటీ, వీక్లీ హాఫ్, PF & ESI, 10th P/F. Age: 21 to 35. జీతం: 16,000/- ✆ 63091 17775 [B-1142275]
- Wanted Female Teachers For Front Office & Subject Teachers Social & Science, Telegu, Hindi, P.E.T Female For Classes 4th to 7th std. Old Post Office. Ph : 79932 65416 [V-791828]
- Urgent Requirement for esteemed Organisation Any Qualification, Full / Part Time. Sal : Negotiable. Cont : 93810 33566, 94922 36560 [V-791829]
- ప్రముఖ హెల్త్ కంపెనీలో జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు టీం లీడర్స్ కావలెను. నో సేల్స్, నో టార్గెట్స్, ప్రతినెల 15 వేలు నుంచి 30 వేలు వరకు సంపాదించవచ్చు. పూర్తి వివరాలకు కాల్ : 89782 49141 [V-5237]
- గాజువాకలో X- రే మరియు Jr. Lab Techలు కావలసిన వారు సంప్రదించండి. గాజువాకలో అన్ని రకముల రక్త పరీక్షలు, డిజిటల్ X- రేపై 20% డిస్కౌంట్ ఇవ్వబడును. మీ ఇంటి వద్దకే వచ్చి B.P., షుగర్ చెక్ చేయ్యబడును. కేవలం రూ.100/- మాత్రమే. ఫోన్ : 92931 23197 [V-791234]
- డైరెక్ట్ జాబ్స్ : ఆఫీస్ కొరకు రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్, డెలివరీ బాయ్స్, మేనేజర్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. జీతం : 15k to 25k. ఫోన్ : 90304 27839 [V-791774]
- Wanted : Cooks (Indian, Chinese, Tandoori), Waiters, Captains, Managers Required for Reputed Restaurant. Cont : 80085 66668, 99499 36065 [V-791825]
- Without investment earn upto Rs.2000/- per Day / Annum 6 Lakhs. 100% white collar profession S/M. Part / Full Time. Ph : 94932 44471, 93969 72239 [V-1698]
- Wanted Male Vice Principal, Marketing Team Leaders, Class Incharges, Asst Counsellor, Receptionist (Female), Tele Callers (Female) Qualification Any Degree Salary Rs: 10000/- to 18000/-. Job Location Vizag & Gajuwaka. Contact: 8008557071, 8008556073 [G-3598]
- ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్ట్‌లో వర్క్ చేయుటకు కార్గో సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీగార్డ్స్, లోడర్స్ అర్జెంట్‌గా కావలెను. జీ: 18,000 -30,000/-. Q: 5th to Any Degree. రూం భోజనం ఫ్రీ. 7207432402 [H-783142]
- మహిళలకు / పురుషులకు స్వయం ఉపాధి (Self Employment) స్వదేశీ కంపెనీ శ్రీ అబ్దుల్ కలాం గారి చేతుల మీదుగా అవార్డు పొందిన కంపెని నెలకు 5 వేలు నుండి 50వేల వరకు సంపాదన. ఫోన్ : 90001 09200 [V- 1142772]
- ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో వర్క్ చేయుటకు కార్గో సూపర్‌వైజర్ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ లోడర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 18000/- 30000/- Q:5th to Any Degree రూమ్+భోజనం ఫ్రీ. Ph : 9642264336 [H-783137]
- Wanted Sales Executives/ Managers to Appoint Dealers For Building Material in AP. Dist. Person only Call: 7396869119, 9110747415 [HA-8381]
- Wanted Telecallers (Male/ Female) Qualification: 10th, Age: 25 to 45 year , Ph : 7838145354. [HA-337]
- మహిళా మణులారా.. ఇంట్లో ఉంటూనే మీకు తెలిసిన వంట నైపుణ్యంతో ప్రతినెలా లక్ష రూ.వరకు సంపా దించండి. 10వ తేదీన వైజాగ్‌లో జరిగే ఉచిత సెమి నార్‌కి హాజరవ్వండి.షీరోహోమ్‌ఫుడ్. 6309527444. [H-778756]
- స్నేహ హోంకేర్ సర్వీస్ నందు పెద్దవారికి సేవ చేయుట కు 24 Hr. ఇంటి, వంట పని, బేబీకేర్ టేకర్స్, అటెండర్, హెల్పర్స్, ఏజెంట్స్, స్త్రీ/పు కావలెను. జీ॥ 20-25 వేలు, ఫ్రీ రూం+మెస్ ఫ్రీ, సంప్ర॥ 8520900992, 9121722069 [Y-753119]
- Wanted Faculty for Maths, Physics, Chemistry for IIT - NEET, Pendurthi, Visakhapatnam. Cont: 9110723438 [G-5257]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గంజాయితో ఒకరు అరెస్టు.. ముగ్గురు పరార్


పట్టుబడిన గంజాయి, కారు, నిందితుడితో ఎస్ఐ రంజిత్, వీఆర్వో పద్మావతి, ఇతర సిబ్బంది

సాక్షి, పాడేరు : మైదాన ప్రాంతానికి పోయే రోడ్డులోని నక్కలపుట్టు జంక్షన్ వద్ద అక్రమంగా కారులో తరలిస్తున్న 76 కిలోల గంజాయిని పట్టుకున్నామని ఎస్ఐ రంజిత్ విలేకరులకు తెలిపారు. శుక్రవారం వాహన తనిఖీ చేస్తుండగా గంజాయి రవాణా వెలుగు చూసిందన్నారు. నిందితులు పరారయ్యారని, పైలట్‌గా వ్యవహరించిన పెదబయలు మండలం నిట్టాపుట్టు గ్రామానికి చెందిన సూరె ఈశ్వరరావును అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు. పరారైన ముగ్గురి కోసం గాలిస్తున్నామని, కారును సీజ్ చేసి, గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. కిండంగి వీఆర్‌వో కిల్లు పద్మావతితో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోనాం చెక్‌పోస్టు వద్ద.. కారుతో పాటు ఇద్దరు అరెస్టు

చీడికాడ : అక్రమంగా కారులో తరలిస్తున్న గంజాయిని పట్టుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ సుధాకరరావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. కోనాం చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఉదయం కె.యల్ 56 యఫ్ 3368 అనే నంబర్ గల కారును తనిఖీ చేయగా కారు ముందుభాగంలో 40 కిలోల గంజాయి గుర్తించామన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, కేరళ రాష్ట్రానికి చెందిన సమ్మిన్,సైలేజ్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

రైలు ప్రమాదంలో యువకుడి మృతి

మన్యప్రగతి ట్రస్ట్ సహకారంతో మృతదేహం స్వగ్రామానికి తరలింపు




తెలంగాణ నుంచి మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఎక్కించిన దృశ్యం (ఇన్‌సెట్) రమేష్‌బాబు (ఫైల్)

పెదబయలు : తెలంగాణలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన గిరిజన యువకుడి కుటుంబానికి మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శివకుమార్‌నాయుడు అండగా నిలిచారు. వివరాలివి. పెదబయలు మండలం గంపరాయి కుల్లుభ గ్రామానికి చెందిన దీసరి రమేష్‌బాబు(32) హైదరబాద్‌లోని ఓ ప్రయివేటు కంపెనీలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. వారం రోజుల క్రితం స్వగ్రామం కుల్లుభకు తన భార్య ఇందిరతో కలిసి వచ్చాడు. భార్యను ఇంట్లో తల్లిదండ్రుల దగ్గర ఉంచి ఈ నెల 13 తేదీన తిరిగి హైదరాబాద్ బయలుదేరాడు. 14 తేదీన ఉదయం 9 గంటలకు కాచిగుడ రైల్వేస్టేషన్ ఫ్లాట్‌ఫాం దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తూ రైలు కిందపడి మృతి చెందారు. ఈ విషయం రైల్వే పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో ఏం చేయాలో తోచని పరిస్థితిలో కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్‌కు ఫోన్ చేయడంతో ఆయన స్పందించి, తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడుకు సమాచారం అందించారు. పోలీసులతో మాట్లాడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామానికి తరలించేలా కృషి చేశారు. శివకుమార్ నాయుడు రూ.25 వేలు ఆర్థిక సహాయం చేశారు. దీంతో శుక్రవారం ఉదయం స్వగ్రామానికి ప్రత్యేక అంబులెన్స్‌లో రమేష్‌బాబు మృతదేహాన్ని తీసుకుని వచ్చారు. మన్యప్రగతి ట్రస్ట్, శివకుమార్ నాయుడు అందించిన సహకారానికి తల్లిదండ్రులు రామన్న, అమ్మలు, గంపరాయి మాజీ సర్పంచ్ వంతాల కమలాకర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.